**అడల్ట్స్ ఓన్లీ కథ** **A**



# థాంక్ గాడ్!

## ముచ్చర్ల రజనీశకుంతల

''ఏవండీ మరో సారి ఆలోచించండి..ఎనీ థర్డ్ ఆర్ ఫోర్త్ ఆర్ ఫిఫ్త్ ఆర్ సిక్స్త్ థాట్..'' అడిగింది చివరాఖరి ప్రయత్నంగా ఒళ్లు విరుచుకొని విభ్రమ.

''సారీ...ఐ కాంట్ హెల్ప్...బామ్మ మొక్కును కాదనలేని నీచ నిస్సహాయ, నిర్దయ, నికృష్ట మొగుడ్ని..'' బాధగా అన్నాడు హేవ్‌మోర్‌లో మిడ్‌నైట్ బ్యూటీ ఐస్‌క్రీమ్‌లా వున్న పెళ్ళాం నడు మందాలు చూస్తూ నచికేత.

''న-కారాలతో నాలుగు పదాలు యూజ్ చేసారు..ప్రాసకోసమా? రియలైజేషన్ కోసమా?'' అడిగింది శబ్దరత్నాకరంలో ఆ పదాల అర్థాలు ఖచ్చితంగా ఏమై వుంటాయో ఆలో చిస్తూ.

''విభ్రమా..నువ్వలా అంటే వృత్తలేఖినితో నా గుండె మీద గుచ్చి, గుండ్రాలు గీస్తున్నంతగా గింజు కోవాల్సి వస్తుంది'' సిన్సియర్‌గానే అన్నాడు నచి కేత.

''నాలుగుకి, అయిదోది కలిపి, అయిదు 'గ' కారాల్లోకి వెళ్ళారు. అవునూ.. పెళ్ళి చూపులప్పుడే... నీకేమైనా అడగాలని వుంటే అడగొచ్చని అన్నప్పుడు అడిగితే బావోదని అడగలేదు..మీ పేరు నచికేత... ఏంటి..వెరైటీగా వుంది''


భార్య వంక అలానే చూస్తూండిపోయాడు. విభ్రమ భార్య అయితే అయ్యిందిగానీ..ఇంకా తనలో సగమై కరిగిపోలేదు. తన కౌగిలిలో ఫిక్స్‌డ్ డిపాజిట్‌గా వుండిపోలేదు.

ప్యూర్ గోల్డ్ లావుపాటి మంగళసూత్రం విభ్రమ మెడలో వేలాడుతూ, అప్పుడప్పుడూ విభ్రమ అటూ, ఇటూ కదిలినప్పుడు రోమియో టైపులో ఆమె గుండెలను తాకి అల్లరి చేస్తోంది. కనీసం ఒక్క క్షణం తాను ఆ మంగళసూత్రం అయినా బావుండనిపించింది. అదే మాట విభ్రమతో అంటే ''ఇంకా నయం..ఇంకా ఏవేవో కావాలని అనిపించలేదు..'' అంటూ కిసుక్కున నవ్వింది.

★ ★ ★

నచికేత, విభ్రమల పెళ్ళయి రెండు నెలలు దాటింది. ముహూర్తం బాగోలేదని శోభనం, తెలంగాణా ప్రత్యేక రాష్ట్రంలా వాయిదాపడుతూ వచ్చింది. ముహూర్తం కుదిరే సమయంలో నచికేత తాలూకూ బామ్మ.. సెప్టెంబర్ 11 వరల్డ్ ట్రేడ్ సెంటర్ మీద దాడి జరిగిన రేంజ్‌లో... ఓ మిస్సయిల్‌ని గురి చూసి విభ్రమ, నచికేతలపైకి వదిలింది.

దాని తాలూకూ అర్థతాత్పర్య సారాంశం ఏమిటంటే... అప్పుడెప్పుడో సునామీ వచ్చినప్పుడు ఆ టైంలో బామ్మ వైజాగ్ బీచ్‌లో ముంతకింద పప్పు తింటూ,



**శృంగార కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎంపికైన రచన**



వైజాగ్‌లో సునామీ రాకుండా వుంటే.. తన మనవడిని, కొత్తపెళ్ళి కూతురుతో సహా తిరుపతికి, అట్నుంచి అటే ఇండియాలో వున్న ముఖ్య దేవాలయాలకు పంపిస్తానని, అప్పటివరకూ చస్తే శోభనం చేయించనని మొక్కుకుందిట. అదే విషయం చెప్పి, వెంటనే తిరుపతికి టికెట్ థర్డ్ ఏ.సి.లో బుక్ చేయించింది. అక్కడ్నుంచి పూరీ జగన్నాధుడి దర్శనానికి, శ్రీకాళహస్తి దర్శనానికి, కాశీవిశ్వేశ్వరుల దర్శనానికి... ఇలా అన్ని దర్శనాలకూ వరుసగా రోజు విడిచి రోజు టిక్కెట్లు బుక్ చేయించింది.

''తిరుపతి గోవిందుడా.. ఈ నెల పదవ తేదీనాడు నా మనవడ్ని, మనవరాలిని పంపిస్తున్నాను. వాళ్ళకాస్త దర్శనమిచ్చి ఆశీర్వదించవయ్యా..'' అని కూడా మొక్కుకుంది.

★ ★ ★

నచికేతకు బామ్మమీద ఎఫెక్షన్ కాస్త ఎక్కువే... పైగా మొక్కు... అందుకే స్వచ్ఛమైన నేతి మిఠాయిలా నోరూరిస్తోన్నా.. తనకు తానే 'డైవర్షన్.. డైవర్షన్' అనుకుంటూ మనసును కంట్రోల్‌లో ఉంచుకోవడానికి తెగ ట్రయ్ చేస్తున్నాడు.

తెల్లవారితే ట్రైన్.

ఈవినింగ్ పద్మావతి ట్రెయిన్‌కు తిరుపతి వెళ్ళాలి.. అప్పటివరకూ మేనేజ్ చేస్తే... దేవుడి దగ్గర ఎలానూ కుదర్దు. ఆ తర్వాత.. అంతా పైవాడి దయ.. అంటూ ఓ నిట్టూర్పు విడిచాడు.

★ ★ ★

''ఓ మైడియర్ స్వీట్ పాలకోవా విభ్రమా.. టిక్కెట్లు ఎక్కడ పెట్టావ్..'' అడిగాడు నచికేత.

''ఏం నా జాకెట్ పర్సులో పెడితే తీసుకుంటారా? తీసుకున్నా తీసుకుంటారు.. ఏ ఫీలింగూ లేకుండా..''

''అబ్బ.. ఇప్పుడు సరసమైన జోకులతో చాకుల్లా పొడవకే..'' బ్రతిమలాడేడు నచికేత.

''దేవుడి గదిలో వున్నాయి.. మీరే కదా.. టిక్కెట్లను దేవుడి గదిలో పెట్టమంది.. అనవసరంగా దేవుడ్ని నాతో నిష్టూరాలాడించకండి'' అంటూ విసవిసా పడగ్గదిలోకి వెళ్ళి తలుపేసుకుంది.

★ ★ ★

''విభ్రమా.. రెడీనా?'' అడిగాడు బట్టలు సూట్‌కేస్‌లో సర్ది నచికేత.

''నేనెప్పుడో రెడీ.. మీదే ఆలస్యం.. బయల్దేరుదామా?'' అడిగింది విభ్రమ హ్యాండ్‌బ్యాగ్ చేతిలోకి తీసుకుంటూ.

''అబ్బ.. ఇప్పుడెంతయిందని.. జస్ట్ సిక్స్.. ట్రెయిన్ ఎయిట్‌కి కదా.. మనం ప్యారడైజ్ నుండి పావుగంటలో వెళ్తాం.. వెళ్ళేది కారులోనే కదా.. అప్పటివరకూ 'మ'గుణింతం నేర్చుకుందాం'' భార్యను దగ్గరకు లాక్కొని అన్నాడు నచికేత.

''అదేంటి.. బియస్సీ చదివానన్నారు.. 'మ' గుణింతం రాదా.. కొంపదీసి యస్సెస్సీతో ఆపేసి మోసం చేసారా?'' అడిగింది మొగుడి వంక అనుమానంగా చూస్తూ విభ్రమ.

''అబ్బ.. జోక్సొద్దు.. 'మ' గుణింతం అంటే.. ముద్దు, ముచ్చట, మురిపెం.. ఎట్సెట్రా.. ఎట్సెట్రా..''

''మీ దగ్గర ఇలాంటి విద్యలు కూడా వున్నాయా? అయినా శోభనం వద్దన్నారుగా..''

''శోభనం వద్దన్నది బామ్మ... అయినా శోభనం వద్దన్నానుగానీ, ముద్దుముచ్చట్లు వద్దనలేదుగా..'' అంటూ విభ్రమను దగ్గరకి లాక్కొని గులాబీ రంగు పెదాలను తన పెదవులతో బంధించి, ఒక్క క్షణం షాకయినట్టు దూరం జరిగాడు.

''ఏమైందేంటి..'' అడిగింది విభ్రమ.

''ఏమవ్వడమేంటి.. నీ బాడీలో ఎలక్ట్రిసిటీతో పాటు జనరేటర్ కూడా వున్నట్టుంది.. షాక్కొట్టింది... ఎంత టెంప్టింగ్..'' అంటూ బిక్కచచ్చిపోయేడు.

విభ్రమ నవ్వుకుంది. ఆ తర్వాత మొగుడి వైపు చూసి.. ''పోనీ.. దేవుడికో దండం పెట్టుకుని.. కానిచ్చేద్దామా?'' అడిగింది లాస్ట్‌హోప్‌తో.

''అబ్బ.. బావోదేమో..'' అంటూ టైం చూసుకొని..

''పద.. పద.. టైమవుతోంది.. నీతో ఉంటే టైమే తెలియదు'' అంటూ తొందర చేసాడు.

★ ★ ★

## తెలుగు ఫీల్డే కలిసొచ్చింది

తెలుగులో ఇలియానా తొలిచిత్రం 'దేవదాసు', మలిచిత్రం 'పోకిరి' ఘన విజయాలను సాధించాయి. కానీ ఇలియానా తొలి తమిళ చిత్రం మాత్రం ఆమెకి నిరాశను కలిగించింది. ఇటీవలే విడుదలైన ఆమె తొలి తమిళ సినిమా 'కేడీ' బాక్సాఫీసు దగ్గర పల్టీ కొట్టింది. ఇదే సినిమా తెలుగులో 'జాదు' పేరుతో విడుదల కానుంది. అయితే 'కేడీ' క్లయిమాక్స్‌లో ఇలియానా పాత్ర పిచ్చిదానిగా మారడం ప్రేక్షకులకు నచ్చకపోవడం వల్లే సినిమా పరాజయం పాలైందని భావించిన నిర్మాతలు తెలుగులో ఈ క్లయిమాక్స్‌ని మార్చాలనుకుంటున్నట్టు చెన్నయ్ వార్తలు.

సికిం(ద్రాబాద్ స్టేషన్‌కు వచ్చి 'పద్మావతి' ట్రెయిన్ ఏ ప్లాట్‌ఫామ్ మీదికి వస్తుందని టి.సి.ని అడిగితే అతను పగలబడి నవ్వి, విరగబడి చూసి.. ''ఎప్పుడూ రేపా..? నాకు తెలియదు'' అంటూ సెటైర్ వేసి..''పద్మావతి సెవన్‌కి..నాట్ ఎయిట్..నోట్ దట్ పాయింట్..'' అన్న లుక్కొకటి యిచ్చి వెళ్ళిపోయాడు.

నచికేత గుండెలో గ్రహశకల మేదో పడ్డ ఫీలింగ్..వెంటనే ఎయిర్‌లైన్స్‌కు ఫోన్ చేసాడు. ఏ ఫ్లయిట్‌లోనూ ఖాళీ లేదు.

చాలాసేపు ఆలోచించాడు..నెక్స్‌డేకు కూడా టికెట్స్ లేవు..రెండ్రోజుల తర్వాతే వెళ్ళాలి. ఈలోగా లింక్ టిక్కెట్స్...పూరీకి, కాశీకి, శ్రీకాళహస్తికి, మధురైకి..మొత్తం ఛెయిన్ సిస్టమ్‌లా..

ఏ దారీ లేక ఇంటికి తిరిగొచ్చారు.

★ ★ ★

నైట్ టెన్ థర్టీ..

ఓ పక్కన సూట్‌కేస్ బిక్కుబిక్కుమంటూ సోఫాలో పడివుంది. మంచం మధ్యలో రెండు చేతులను చుబుకానికి ఆన్చుకొని మంచం చివర కూర్చుని ఆలోచిస్తోన్న మొగుడి వంకే చూస్తోంది విభ్రమ.

''ఇలా జరిగిందేమిటే?'' అన్నాడు దిగులుగా నచికేత.

''మన శోభనం వాయిదాపడ్డం ఆ దేవుడికి కూడా యిష్టం లేదు. అయినా మన మొదటి రాత్రి వాయిదా వేసుకొని రమ్మంటాడా దేవుడు. ఆ దేవుడికి మాత్రం దేవేరి లేదూ..ఆ దేవుడు మన పూజ గదిలో లేడూ...'' అంది అనునయంగా విభ్రమ.




''అంతేనంటావా..'' అన్నాడు నచికేత.

''మీరు అంతే అనుకుంటే అంతే..లేదంటే మనం ఇంతే'' అంది విభ్రమ.

ఏసి తాలూకూ చల్లదనం ఆ గదిని ఆక్రమించుకుంటూ వుండగా నచికేత విభ్రమను సమీపించాడు. అలాగే మొగుడ్ని మీదకి లాక్కుంది విభ్రమ.

ఒక్క క్షణం చిన్న కలవరపాటు..చిన్న కంపనం..ప్రకంపనాలను సృష్టించింది. విభ్రమ చేతివేళ్ళు అతడి వీపులో గుచ్చుకున్నాయి. విభ్రమ పెదాలను తన పెదవులతో లాక్ చేసాడు. ఆ తర్వాత అతను పారాహుషార్ అంటూ శంఖం దగ్గరకి వచ్చాడు.

వెన్నెల పరివర్తనం ఆమె శరీరమ్మీద ఇంద్రధనస్సు అయింది. అతను శరీరాన్ని అస్త్రంగా సంధించాడు. ఉద్వేగం వింటి నారిగా మారింది. ఉచ్ఛ్వాస, నిశ్వాసాలు గమ్యం వైపు దూసుకువెళ్తున్నాయి.

ఆమె పిడికిళ్ళు బిగుస్తున్నాయి. ఆమె కింది పెదవి మీద పై పెదవి దాష్టీకం చేసి నొక్కి పెట్టింది.

ఆరోహణ, అవరోహణల మధ్య శృంగారం పరిమళ భరితమై సుగంధ చందన చర్చితమైంది. తొలిరాత్రి మధురోహల పలవరింతలతో పులకించిపోయింది.

★ ★ ★

తెల్లవారుఝామున ఇద్దరూ ఒకే బెడ్‌షీట్‌ని అచ్ఛాదనగా చుట్టుకున్నారు.

''తప్పు చేసామా...దేవుడి మొక్కు'' కాసింత భయంగా అన్నాడు నచికేత.

''పిచ్చి నా మొగుడు దేవుడా..నేను మొన్ననే ఆ దేవుడ్ని మొక్కుకున్నాను. మా శోభనం సవ్యంగా జరిగేలా చూడు స్వామీ...అలా జరిగితే మీ బామ్మను ఏడుకొండలు నడిపించి, దర్శనం చేయిస్తానని కూడా మొక్కుకున్నాను...అందుకే ఇప్పుడు రావొద్దని చెప్పి..శోభనం జరుపుకోమన్నాడు. అయినా ట్రెయిన్ టైమ్ మరిచిపోయే మొగుడు దొరికాడేంటి?'' అల్లరిగా అంది విభ్రమ.

దేవుడు మాత్రం భక్తుల విరహవేదన అర్థం చేసుకోలేడా...మొత్తానికి ఇద్దరూ 'థాంక్ గాడ్' అనుకున్నారు.

★ ★ ★

తెల్లవారు ఝామున మరోసారి వాళ్ళు రోమాంచిత క్రీడకు సిద్ధమవుతుండగా బామ్మ ఫోన్ చేసి ''ఎక్కడున్నారు..'' అని అడిగింది.

''స్వర్గంలో...'' అని చెప్పి సెల్ స్విచ్ ఆఫ్ చేసాడు నచికేత. చేతికి దగ్గర్లో వున్న స్వర్గాన్ని (విభ్రమను) దగ్గరకు లాక్కుంటూ.

☆

## తెలుగు తెరపై నిషా!

**జేమ్స్, శివ-2006 లాంటి హిందీ చిత్రాల్లో నటించిన గ్లామరస్ భామ నిషా కొఠారీ తెలుగు తెరకి పరిచయం అవుతోంది. బాలకృష్ణ సినిమా 'ఒక్క మగాడు'లో ముగ్గురు నాయికలలో నిషా ఒకామె ఎన్నికైంది. గ్లామర్‌ని ఆరేయటంలో ఎలాంటి మొహమాటాలు లేని నిషా- రామ్‌గోపాల్ వర్మ క్యాంప్ నుంచి వెలుగులోకి వచ్చింది. కాబట్టి నిషా కూడా ఊర్మిళలాగా బిజీ స్టార్ అవుతుందేమో!**

